149 మెడికల్ షాపులకు నోటీసులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రవ్యాప్తంగా చట్ట విరుద్ధంగా అబార్షన్ కిట్లను విక్రయిస్తున్న 149 మెడికల్ షాపులకు డ్రగ్ కంట్రోల్ అథారిటీ (డీసీఏ) షోకాజ్ నోటీసులను జారీ చేసింది. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు మెడికల్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. అనధికారికంగా అబార్షన్‌కు సంబంధించి కొన్ని ఔషధాలను మెడికల్ షాపులు అమ్ముతున్నట్టు గుర్తించారు.

గౌరవనీయ 15వ అదనపు జిల్లా జడ్జి - నూజివీడు వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1610/2024
ఇన్ ఓ.యస్.నెం.51/2017

బిట్వీన్
1. ఆలపర్తి సునీల్ చౌదరి
2. ఆలపర్తి గోపి కిరణ్ ...పిటీషనర్స్

మరియు

1. ఆలపర్తి సుబ్బారావు
2. ఆలపర్తి రమాదేవి
3. తాళ్ళూరి అనితా దేవి ...రెస్పాండెంట్స్

టు.
3వ రెస్పాండెంట్ : తాళ్ళూరి అనితా దేవి, భర్త వాసుదేవరావు, గృహిణి, నివాసం 2వ అంతస్తు, ప్లాట్ నెం.19, డోరునెం.5-5-55-19/29, అభ్యుదయనగర్, ఫేజ్-2, విష్ణుథియేటర్ వెనుక, వనస్థలిపురం, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500070.

పై నెంబరుకు ఐ.ఎ.లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా ది.**07-08-2025**వ తేదీన వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

// కోర్టు వారి అనుమతితో //

నూజివీడు — కె.జె.డిక్సన్
ది.15-07-2025 — పిటీషనర్ తరపు న్యాయవాది

In the Court of the 6th Addl. District and Sessions Judge: Markapur
I.A NO: 117/2020 IN
APPEAL SUIT NO: 67/2019

Shaik Ameerun died her L.rs
Shaik Zakeer Hussain and another ...... Petitioners.
Vs
Shaik Chattuma be (died)
Shaik Mahaboob Be and others ...... Respondents

To,
3. Shaik Yosuf, S/o Ameer Dowla, age 40 years,
4. Shaik Youus, S/o Ameer Dowla, age 38 years,
Respondents 3&4 are resident of Flat No: 202, Rank one Plaza, Afzal Nagar, Saleem Nagar colony, Malakpet, Hyderabad,
6. Shaik Ghouse, S/o Rasool Saheb, age 42 years,
7. Shaik Basheer, S/o Rasool Saheb, age 40 years,
8. Shaik Shbeer, S/o Rasool Saheb, age 38 years,
9. Shaik Shakeel, S/o Rasool Saheb, age 36 years,
10. Shaik Ansar, S/o Rasool Saheb, age 34 years,
11. Shaik Abeeda, S/o Kareem, age 30 years,
Respondents 6 to 11 are residing at H.No. 10-2-7/A6, A.C. Guards, Congress party Office, Near: Income Tax Office, Hyderabad, Telangana.

NOTICE

పిటీషనరు దాఖలు చేసినందున మీకు ఆక్షేపణలు ఉన్న యెడల 25-07-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై శ్రీ కోర్టు వారికి మనవి చేసుకొనవలసినది. లేని యెడల సదరు విషయమై మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మార్కాపురం
వాయిదా: 25-07-2025

షేక్ మహబూబ్ అలి,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9440235780.

In the Court of the 6th Addl. District and Sessions Judge: Markapur
APPEAL SUIT No: 67/2019

Shaik Ameerun died her L.rs
Shaik Hafeejunnisa and others ...... Appellants
Vs
Shaik Chattuma be (died)
Shaik Mahaboob Be and others ... Respondents

To,
4. Shaik Yousuf, S/o Ameer Dowla, age 40 years,
5. Shaik Youus, S/o Ameer Dowla, age 38 years,
Respondents 3&4 are resident of Flat No: 202, Rank one Plaza, Afzal Nagar, Saleem Nagar colony, Malakpet, Hyderabad,
6. Shaik Ghouse, S/o Rasool Saheb, age 42 years,
7. Shaik Basheer, S/o Rasool Saheb, age 40 years,
8. Shaik Shbeer, S/o Rasool Saheb, age 38 years,
9. Shaik Shakeel, S/o Rasool Saheb, age 36 years,
10. Shaik Ansar, S/o Rasool Saheb, age 34 years,
11. Shaik Abeeda, S/o Kareem, age 30 years,
Respondents 6 to 11 are residing at H.No. 10-2-7/A6, A.C. Guards, Congress party Office, Near: Income Tax Office, Hyderabad, Telangana.

APPEAL NOTICE

2019 సం॥ము జూన్ నెల 17వ తేదీన సీనియర్ సివిల్ జడ్జి, మార్కాపురం వారి కోర్టు వారి ఓ.ఎస్. నెం: 17/2008 డిక్రీ మీద అప్పిలెంట్స్ అను వారివల్ల అప్పీలు చేసుకోబడి పై కోర్టులో రిజిస్టర్ చేయబడిన ఈ అప్పీలును విమర్శన చేసికోరు మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు జారీ కానందున శ్రీకోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీహాజరు నిమిత్తం తేదీ: 25-07-2025న వాయిదా ఉన్నది. ఆరోజున ఉదయం 10:30 గంటలకు మీరు స్వయముగా గానీ లేదా మీ వకీలు ద్వారా గానీ పై కోర్టు నుందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల మీ పరోక్షమునతీర్మానించబడునని తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

మార్కాపురం
వాయిదా: 25-07-2025

షేక్ మహబూబ్ అలి,
అడ్వకేట్, మార్కాపురం.
సెల్: 9440235780.

బనకచర్లపై చర్చ జరగలేదు

- నదీ జలాల సమస్యపై ఉన్నతాధికారులతో కమిటీ
- ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు
- కెసిఆర్ చేసిన తప్పులు సరిదిద్దేందుకు ప్రయత్నం
- వివాదాలు లేకుండా సమస్యల పరిష్కారమే మా అజెండా
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రేంత్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎపి సిఎం చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నదీ జలాల విషయంలో వివాదాలు లేకుండా సమస్యల పరిష్కారమే తమ అజెండా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి జలాల అంశంలో ఉన్న సమస్యలపై చర్చించడానికి అధికారులు, ఇంజనీర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని తెలిపారు. ఆ కమిటీ నివేదిక మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. తెలుగు రాష్ట్రాల నదీ జలాల వివాదాలపై కేంద్ర జలశక్తి శాఖ బుధవారం ఢిల్లీలో ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు, రేవంత్ రెడ్డి, రెండు రాష్ట్రాల ఇరిగేషన్ మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించింది. సమావేశం అనంతరం సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎపి ప్రభుత్వం నుంచి గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు కడతామన్న ప్రతిపాదన చర్చకు రాలేదని సిఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అజెండాలో వారు కడతామనే ప్రతిపాదనే చర్చకు రానప్పుడు ఆపాలన్న చర్చే ఉండదన్నారు. ఇది అపెక్స్ కమిటీ భేటీ కాదని చెప్పారు. "తెలంగాణ హక్కులను కెసిఆర్ గతంలో ఎపికి ధారాదత్తం చేశారు. ఆయన చేసిన తప్పులను సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నాం. పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం ఈ సమావేశం జరిగింది. ఈ భేటీలో కేంద్ర ప్రభుత్వం కేవలం నిర్వాహక పాత్రే పోషించింది. కేంద్రం ఎవరివైపూ మాట్లాడలేదు. భేటీలో తీసుకున్న నిర్ణయాలన్నీ తెలంగాణ విజయమే. అనుమానించుకుంటూ పోతే ముందుకు సాగలేం. సమస్యలను పరిష్కరించుకునేందుకే ఉన్నాం.. గొడవలు పెట్టుకునేందుకు కాదు. ఇరు రాష్ట్రాలు గొడవలు పెట్టుకోవాలని కొందరు చూస్తున్నారు. వివాదాలు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవడమే మా అజెండా"అని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

టెలిమెట్రీల ఏర్పాటుకు ఎపి అంగీకారం: మంత్రి ఉత్తమ్

అంతకుముందు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. అన్ని రిజర్వాయర్లు, కెనాల్స్ వద్ద యుద్ధ ప్రాతిపదికన టెలిమెట్రీలు ఏర్పాటు చేసేందుకు ఎపి ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు. "కృష్ణా నదీజలాల వాడకం లెక్కలపై అనుమానాలున్నాయి. టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాం. కేంద్రం నిధులు ఇవ్వకపోయినా రాష్ట్రమే నిధులు కేటాయిస్తుందని చెప్పాం. వీటి ఏర్పాటుపై గత ప్రభుత్వం అలసత్వం ప్రదర్శించింది. ఈ భేటీ సందర్భంగా టెలిమెట్రీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నాం"అని తెలిపారు.

పెండింగ్ బిల్లుల కోసం 18న చలో హైదరాబాద్

- సర్పంచుల సంఘం జెఎసి అధ్యక్షులు యాదయ్య గౌడ్

ప్రజాశక్తి -హైదరాబాద బ్యూరో

మాజీ సర్పంచులకు సంబంధించిన పెండింగ్ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ ఈ నెల 18న చలో హైదరాబాద్ కార్యక్రమం తలపెట్టామనీ, ఇందిపార్కు ధర్నాచౌక్‌లో మహాధర్నా నిర్వహిస్తామని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షులు సుర్వి యాదయ్యగౌడ్ ప్రకటించారు. మాజీ సర్పంచులందరూ ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. బుధవారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సర్పంచులు అప్పులు చేసి మరీ గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే పదవీకాలం అయిపోయి ఏడాదిన్నర దాటినా ఇంకా బిల్లులు ఇవ్వకపోవడం దారుణమన్నారు. మాజీ సర్పంచుల కుటుంబాలు అప్పులు, వడ్డీలు కట్టలేక తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని వాపోయారు. కొందరు మాజీ సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారనీ, మరికొందరు గుండెపోట్లతో చనిపోయారని ప్రస్తావించారు. కార్యక్రమంలో జేఏసీ ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య, మాజీ సర్పంచులు మల్లయ్య, గణేష్, రవి, రవీంద్రరావు, తదితరులు పాల్గొన్నారు

గౌరవనీయ 15వ అదనపు జిల్లా జడ్జి - నూజివీడు వారి కోర్టులో
ఐ.ఎ.నెం.1609/2024
ఇన్ ఓ.యస్.నెం.51/2017

బిట్వీన్
1. ఆలపర్తి సునీల్ చౌదరి
2. ఆలపర్తి గోపి కిరణ్ ...పిటీషనర్స్

మరియు

1. ఆలపర్తి సుబ్బారావు
2. ఆలపర్తి రమాదేవి
3. తాళ్ళూరి అనితా దేవి ...రెస్పాండెంట్స్

టు.
3వ రెస్పాండెంట్ : తాళ్ళూరి అనితా దేవి, భర్త వాసుదేవరావు, గృహిణి, నివాసం 2వ అంతస్తు, ప్లాట్ నెం.19, డోరునెం.5-5-55-19/29, అభ్యుదయనగర్, ఫేజ్-2, విష్ణుథియేటర్ వెనుక, వనస్థలిపురం, ఎల్.బి.నగర్, హైదరాబాద్-500070.

పై నెంబరుకు ఐ.ఎ.లో 3వ రెస్పాండెంట్ అయిన మీరు పైన పేర్కొనిన శ్రీకోర్టు వారి ఎదుట హాజరు అగుటకు గానూ వాయిదా ది.07-08-2025వ తేదీన వున్నది. సదరు తేదీన ఉదయం 10.30 ని॥లకు శ్రీకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు అయ్యి మీ ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమునందు తీర్మానించుదురు.

// కోర్టు వారి అనుమతితో //

నూజివీడు — కె.జె.డిక్సన్
ది.15-07-2025 — పిటీషనర్ తరపు న్యాయవాది

హైదరాబాద్‌లో 'వైజ్' కార్యాలయం ఏర్పాటు

ప్రజాశక్తి - హైదరాబాద్

అంతర్జాతీయ టెక్నాలజీ కంపెనీ వైజ్ కొత్తగా హైదరాబాద్‌లో కొత్త కార్యాలయాన్ని ఏర్పాటుచేసింది. ఈ సందర్భంగా ఎపిఎసి బృందం నియామకాల కోసం నగరాన్ని సందర్శించింది. ఏప్రిల్ నుంచి ఇంజినీరింగ్, ఆపరేషన్లలో 70 మందిని నియమించుకున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. ఈ కార్యాలయానికి వైజ్ ఇంజినీరింగ్ విభాగం ఎపిఎసి హెడ్ స్మృతి రవి నాయకత్వం వహిస్తారని తెలిపింది. సింగపూర్‌లోని వైజ్ ప్రాంతీయ కేంద్రంలో స్మృతి రవి ఆరేళ్లు పనిచేశారు. రాబోయే ఏళ్లలో వందలాది మందిని నియామకాల్లోకి తీసుకోనున్నట్లు పేర్కొంది.

ఎప్‌సెట్ వెబ్‌ఆప్షన్లు సవరించిన సగం మంది

- 18న మొదటి విడత సీట్ల కేటాయింపు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో: రాష్ట్రంలో ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో నిర్వహించిన ఎప్‌సెట్ (ఎంసెట్) తొలివిడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా వెబ్‌ఆప్షన్లలో మార్పు, చేర్పుల గడువు మంగళవారంతో ముగిసింది. ఈనెల 12న మాక్ కౌన్సెలింగ్‌లో భాగంగా 77,154 మందికి సీట్లు కేటాయించారు. 5,900 సీట్లు మిగిలాయి. మరోవైపు సరిపోయినన్ని వెబ్‌ఆప్షన్లను నమోదు చేయకపోవడం, ఇతర కారణాల వల్ల 16,905 మందికి సీట్లు కేటాయించలేదు. దీంతో అప్రమత్తమైన అభ్యర్థులు ఎప్‌సెట్ మొదటి విడతలో వెబ్‌ఆప్షన్ల మార్పుచేర్పుల అవకాశాన్ని వినియోగించుకున్నారు. దాదాపు సగం మంది అభ్యర్థులు ఆప్షన్లను సవరించారు. ఈ మేరకు సాంకేతిక విద్యాశాఖ కమిషనర్, ఎప్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 95,256 మంది అభ్యర్థులు ధ్రువపత్రాల పరిశీలనకు హాజరయ్యారని తెలిపారు. వారిలో 94,354 మంది అభ్యర్థులు 59,31,279 వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని వివరించారు.

ఫ్రాన్స్ కాన్సల్ జనరల్ బృందంతో మాట్లాడుతున్న డిప్యూటీ సిఎం

పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూల రాష్ట్రం

- ఫ్రాన్స్ కాన్సల్ జనరల్ బృందంతో డిప్యూటీ సిఎం భట్టి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పరిశ్రమల స్థాపనకు తెలంగాణ అనుకూల రాష్ట్రమని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయంలో ఫ్రాన్స్ కాన్సల్ జనరల్ మార్క్ లేమి బృందం ఆయనతో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. రాష్ట్రంలో వనరులు ఇతర అంశాలను అధ్యయనం చేయాల్సిందిగా డిప్యూటీ సీఎం ఫ్రాన్స్ బృందానికి ఈ సందర్భంగా సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్కో సీఎండీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన
బ్రాంచి ఆఫీసు చిరునామా మార్పు

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తన రిజిస్టర్డ్ ఆఫీస్, ముంబై- పూణే రోడ్, అకుర్ది, పూణే - 411 035 మరియు కార్పొరేట్ ఆఫీస్ 4వ అంతస్తులో, బజాజ్ ఫిన్‌సర్వ్ హౌస్, విమాన్‌నగర్, పూణె - అహ్మద్‌నగర్ రోడ్, పూణె, మహారాష్ట్ర 411 014 వారు ఇందుమూలంగా తమ ఖాతాదారులకు మరియు సంబంధించిన వారికి తెలియజేయునది ఏమనగా తమ కార్యాలయం బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నెం: 6-2-1412/G, 2వ అంతస్తు. సెంట్రల్ కమర్షియల్ కాంప్లెక్స్, క్లాక్ టవర్, నల్గొండ, తెలంగాణ,-508001 వద్ద ఉన్నామని, 28 ఆగస్టు 2025 నుండి మార్చబడుతుందని ఇందుమూలంగా తెలియజేస్తోంది. మెరుగైన ఖాతాదారుల సౌకర్యం కోసం బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్.నెం: 4-10-7, 1వ అంతస్తు, తెలంగాణ కమర్షియల్ కాంప్లెక్స్, ఆర్‌పి రోడ్, అంబేద్కర్ చౌరస్తా, డీఈవో ఆఫీసు పక్కన, నల్గొండ, తెలంగాణ,-508001 మార్చబడిన కొత్త బ్రాంచ్‌లో ఇప్పటికే ఉన్న అన్ని సేవలు అందుబాటులో ఉంటాయి. ఖాతాదారులందరూ మరియు సంబంధిత వ్యక్తులు చిరునామా మార్పును గమనించమని అభ్యర్థిస్తూ మరియు బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, డోర్ నెం: 4-10-7, 1వ అంతస్తు, తెలంగాణ కమర్షియల్ కాంప్లెక్స్, ఆర్‌పి రోడ్, అంబేద్కర్ చౌరస్తా, డీఈవో ఆఫీసు పక్కన, నల్గొండ, తెలంగాణ,-508001 మా కార్యాలయాన్ని సంప్రదించమని అభ్యర్థిస్తున్నాము.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
4వ అంతస్తు, బజాజ్ ఫిన్‌సర్వ్ హౌస్, విమాన్‌నగర్, పూణె-అహ్మద్‌నగర్ రోడ్
పుణె- 411 014 మహారాష్ట్ర, ఫోన్ : 020 3040 5060
నల్గొండ, — తేది : 17-07-2025

స్థానిక ఎన్నికల్లోపే ఉద్యోగ నోటిఫికేషన్లు వేయాలి

- లేకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం
- డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్

రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

స్థానిక సంస్థల ఎన్నికల్లోపే ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్స్ వేసి నియామకాలు చేపట్టాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోట రమేష్, ఆనగంటి వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బుధవారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కోట రమేష్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల డిమాండ్లతోనే ప్రత్యేక తెలంగాణ ఉద్యమం సాగిందని, ఇందులో నీళ్లు, నిధుల గురించి పక్కన పెడితే గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు ఉద్యోగ, ఉపాధి పట్ల నిర్లక్ష్యం వహించిందని తెలిపారు. ఇచ్చిన నోటిఫికేషన్లు కూడా పేపర్ లీకులు, పరీక్షల వాయిదాలు, కోర్టు వివాదాలు సృష్టించేలా ఉండటంతో నిరుద్యోగుల్లో తీవ్ర ఆందోళన తలెత్తిందన్నారు. తాము అధికారంలోకొస్తే.. యూత్ డిక్లరేషన్ ప్రవేశపెట్టి ఉద్యోగాలిస్తామని చెప్పడం వల్ల నిరుద్యోగులంతా కాంగ్రెస్‌కు ఓటేసి గెలిపించారని చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి.. రెండు లక్షల ఉద్యోగాలు కూడా ఇవ్వకపోగా గత ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్ల ద్వారా 55,424 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని వివరించారు. యూత్ కమిషన్ ఏర్పాటు చేస్తామని, ప్రభుత్వ రాయితీలు పొందుతున్న ప్రయివేటు కంపెనీల్లోనూ తెలంగాణ యువతకు ఉద్యోగాలిస్తామని, జాబ్ క్యాలెండర్ ప్రకటించి అమలు చేస్తామని హామినిచ్చి విస్మరించిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల తర్వాత ఇదే జాబ్ క్యాలెండర్ అంటూ ప్రణాళిక లేకుండా, తూ.తూ మంత్రంగా ఉద్యోగాల భర్తీకి చర్యలంటూ ఓ క్యాలెండర్ ప్రకటించిందని అన్నారు. ఎన్ని ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయో, ఎంత కాలానికి ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో ప్రస్తావన లేదన్నారు. ప్రకటించిన వాటికి కూడా ఇప్పటివరకు షెడ్యూల్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వకుండా కాలయాపన చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కోట రమేష్ మాట్లాడుతూ.. రెండేండ్లలో రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇటీవల తుంగతుర్తి సభలో ముఖ్యమంత్రి ప్రకటించారని, ఇది మరోసారి నిరుద్యోగ యువతను మోసం చేయడమేనని అన్నారు. తక్షణమే ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు వేయాలని, రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్, పీడీఎస్‌యూ జాతీయ నాయకులు మహేష్, రాష్ట్ర నాయకులు నాగరాజు సాంబ, శ్రీనివాస్, డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు జావీద్, పీవైఎల్ రాష్ట్ర నాయకులు కొల్లూరు భీమేష్, పీడీఎస్‌యూ జార్జిరెడ్డి రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్.నాగేశ్వరరావు, సుమంత్, నిరుద్యోగ జేఏసీ నాయకులు జనార్దన్ మోతిలాల్, కాశి, సలీం, కిరణ్, పూజ, రమేష్, రాజయ్య, అనిల్, సురేందర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆత్మగౌరవంతో జీవించాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- మహిళలే మరో 10 మందికి ఉపాధి కల్పించాలి : మంత్రి సీతక్క
- జిల్లాలో త్వరలో ఐటి హబ్ ప్రారంభిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు
- పెద్దపల్లిలో వడ్డీలేని రుణాలు, బీమా చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి తుమ్మల

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. పెద్దపల్లి పట్టణంలో జరిగిన ఇందిరా మహిళాశక్తి సంబురాల్లో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ(సీతక్క), ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో కలిసి బుధవారం మహిళలకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ బీమా, ప్రమాద బీమా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఆర్టీసీ సంస్థకు అద్దె బస్సులు, పెట్రోల్ పంపులు, ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులు వంటి అనేక వ్యాపారాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం కొత్తగా అందించే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లను కూడా మహిళల పేరు మీదే మంజూరు చేస్తుందన్నారు. వడ్డీ లేని రుణాలను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం పునరుద్ధరించిందని అన్నారు. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్లు జమ చేశామని, రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఎకరానికి 12 వేల రూపాయలకు పెంచి 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు జమ చేశామని తెలిపారు.

ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. మంథని, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు పండించిన పంటను మద్దతు ధరతో మహిళల ద్వారా కొనుగోలు చేశామన్నారు. స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు పెద్దపల్లి పట్టణంలో వీ-హబ్ మంజూరు చేశామని, మరో నెల రోజుల్లో దీనిని ప్రారంభిస్తామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వంతో విధానపరమైన చర్చలు జరిపి గోదావరి, కృష్ణా నది జలాల్లో రాష్ట్ర హక్కులను కాపాడేందుకు, వాటిని పూర్తి స్థాయిలో వినియోగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. 'అందుకున్న విజయం అందరికీ పంచుదాం' అనే నినాదంతో మహిళా సంఘాల్లో కొత్త సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారికి ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. ప్రతి గ్రామంలోనూ దివ్యాంగ సంఘం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలను 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని, బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూకట్టి రుణాలు అందిస్తున్నాయని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తోందన్నారు. మహిళా సంఘాలు వారికి అందే రుణాలతో చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించాలని సూచించారు. సంక్షేమ శాఖ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ఇప్పనూనెతో లడ్డూలు తయారు చేసి పంపిణీ చేస్తే ప్రధానమంత్రి సైతం 'మన్ కీ బాత్'లో పొగిడారని గుర్తుచేశారు. రంగారెడ్డి జిల్లాలో మహిళా సంఘాలు డ్రోన్ వ్యాపారం కూడా చేస్తున్నాయని, మహిళలు వివిధ రకాల వ్యాపారాలు చేసేందుకు ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెర్ప్ సీఈఓ డి.దివ్య, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణారావు, మక్కన్ సింగ్‌రాజ్ ఠాకూర్, అదనపు కలెక్టర్లు పి.వేణు, జె.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్, జెడ్పీ సీఈఓ నరేందర్, డిఆర్డీఓ ఎం.కాళిందిని, డీసీఓ వీర బుచ్చయ్య, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఋణ వసూలు శాఖ (79170), విజయవాడ
4వ అంతస్థు, ఆంధ్రా బ్యాంక్ బిల్డింగ్, ఆర్.ఆర్.అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001. ఇ-మెయిల్: arb.vijayawada@unionbankofindia.bank

ARB: VJA: PRESALE:266A:2025-26 — **Date: 24.06.2025**

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియజేస్తూ 30 రోజుల ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క నిబంధన 6(2)/8(6) ప్రకారం)

దిగువ వారికి
ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారులు / సహ-పూచీదారులు:

1) **శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్,** ఫ్లాట్ నెం.201ఎ, గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్స్, ఖాజాగూడ, మాణికొండ, నానక్‌రామ్‌గూడ, గచ్చిబౌలి, హైదరాబాద్ - 500032.
2) **శ్రీ సాయి రాజ్ జంపన,** ఎస్.ఎఫ్.నెం.2/4,5,3/1,2,3, పోతుకూరు గ్రామము, ఐనవిల్లి మండలము, తూర్పు గోదావరి జిల్లా - 533577.
3) **శ్రీ సాయి రాజ్ జంపన,** ఫ్లాట్ నం.302, డి.నెం.ఏ-2-293/82/ఏ/594, ఫ్లాట్ నెం.594, రోడ్ నం.29, జూబ్లీ హిల్స్, హైదరాబాద్-500 033.
4) **శ్రీమతి ఉషా గాంధీ జంపన,** ఎస్.ఎఫ్.నెం. 2/4,5,3/1,2,3, పోతుకూరు గ్రామము, ఐనవిల్లి మండలము, తూర్పు గోదావరి జిల్లా - 533 577.
5) **శ్రీమతి ఉషా గాంధీ జంపన,** డి.నెం.ఏ-2-293/82/ఏ/594, ఫ్లాట్ నెం.302, ఫ్లాట్ నెం.594, రోడ్ నెం.29, జూబ్లీ హిల్స్, హైదరాబాద్ - 500 033.
6) **శ్రీమతి ఉషా గాంధీ జంపన,** మెస్సర్స్ శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం: 2-62-8, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ 533003.
7) **శ్రీ సాయి రాజ్ జంపన,** మెస్సర్స్ శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.2-62-8, పెద్దిరెడ్డి వారి వీధి, శాంతి నగర్, కాకినాడ 533003.
8) **మెస్సర్స్ కె వి ఆర్ అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ సాయి రాజ్** డి.నెం.59ఏ-9-7/2, సాయి బాబా గుడి వీధి, ఆర్.టి.సి.కాలనీ, విజయవాడ-520010.
9) **మెస్సర్స్ కె వి ఆర్ అసోసియేట్స్, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ సాయి రాజ్ జంపన,** ఆర్.ఎస్.నెం.135/2, డి.నెం.1-414, ప్రస్తుత డి.నెం.1-385, దుప్పలపూడి గ్రామము, పీరాయి రామచంద్రపురం పంచాయతీ పరిధి, అనపర్తి మండలము, తూర్పు గోదావరి జిల్లా.
10) **శ్రీ సాయి రాజ్ జంపన (హామీదారు),** తండ్రి: జంపన బాల గాంధీ రాజు, డి.నెం.65-9-1/సి, ప్రభుత్వ పాలిటెక్నిక్ ట్రెనింగ్ సెంటర్ ఎదురుగా, మెహర్ నగర్, కాకినాడ - 533 004.
11) **శ్రీమతి ఉషా గాంధీ జంపన,** తండ్రి: జంపన బాల గాంధీ రాజు, డి.నెం.65-9-1/సి, ప్రభుత్వ పాలిటెక్నిక్ ట్రెనింగ్ సెంటర్ ఎదురుగా, మెహర్ నగర్, కాకినాడ - 533004.

విషయము: బ్యాంక్ కు చెల్లించవలసిన బకాయి మొత్తము రాబట్టుటకు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ క్రింద మెస్సర్స్ శ్రీ సీజన్స్ ఆక్వాటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి చెందిన ఆస్తిని విక్రయించుట

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్ (79170), 4వ అంతస్తు, ఆంధ్రా బ్యాంక్ భవనం, ఆర్.ఆర్. అప్పారావు వీధి, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001 వద్ద ఉన్న ఆస్తి ఈ ఖాతాకు **తేది.06.04.2021** న సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు జారీ చేయబడింది. నిర్దేశించిన వ్యవధిలోపు మీరు ఈ నోటీసును పాటించడంలో విఫలమైనందున, అధీకృత అధికారి **తేది.07.08.2021**న సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002లోని నిబంధన 6/8తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్నారు.

సెక్యూర్డ్ ఆస్తిని **లాంఛనాత్మక స్వాధీనం** చేసుకున్న తర్వాత కూడా, మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల, ఈ నోటీసు అందిన తేదీ నుండి 30 రోజుల తర్వాత ఆన్‌లైన్ మోడ్ ద్వారా పబ్లిక్ ఇ-వేలం నిర్వహించడం ద్వారా క్రింద పేర్కొన్న ఆస్తిని విక్రయించాల్సిన అవసరం ఏర్పడింది. ఇ-వేలం తేదీ మరియు సమయం, ఆస్తి యొక్క రిజర్వ్ ధర మరియు ఇ-వేలం నిర్వహించబడే సేవా ప్రదాత వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి.

అందువల్ల, అమ్మకపు నోటీసు ప్రచురించే తేదీకి ముందు మీరు బ్యాంకుకు చెల్లించాల్సిన మొత్తాన్ని తదుపరి వడ్డీ, ఖర్చులు, ఛార్జీలు మరియు బ్యాంకు చేసిన ఖర్చులతో కలిపి చెల్లిస్తే, ఆస్తి అమ్మకానికి ఎటువంటి తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో నిర్దేశించిన విధంగా మీరు మీ ఆస్తిని తిరిగి పొందవచ్చు.

ఆస్థి షెడ్యూలు

కింద వివరించిన స్థిరాస్తి తనఖా:
ఆస్తి-1: తూర్పు గోదావరి జిల్లా, అనపర్తి మండలం, పీరాయి రామచంద్రపురం గ్రామ పంచాయితీ, దుప్పలపూడి గ్రామములోని ఆర్.ఎస్.నెం.135/2, డి.నెం.1-414, అసెస్‌మెంట్ నెం.412లో గల 4.52 సెంట్లు లేదా 21876.80 చదరపు గజాల విస్తీర్ణంలో గల భూమి మరియు గోడౌన్ భవనాలు (రెండు ఆర్.సి.సి. షెడ్లతో సహా) మెస్సర్స్ కె.వి.ఆర్.అసోసియేట్స్ (రిజిస్ట్రేషన్ నెం.5/2010), ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ జంపన సాయి రాజ్ పేరున గలదు.
స్థలమునకు హద్దులు: తూర్పు: అనపర్తి నుండి రాజానగరం వెళ్ళే రహదారి, **దక్షిణం:** చిటికెన నాగమణి, మట్టె అనంతలక్ష్మి, కోవ్వూరి రామకృష్ణారెడ్డి మరియు ఇతరుల భూమి, **పడమర:** నల్లమిల్లి వనమారెడ్డి మరియు ఇతరుల భూమి, **ఉత్తరం:** తిరుపతి వెంకటేశ్వర రైస్ మిల్ కొంత భాగం & నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి మరియు ఇతరుల భూమి కొంత భాగం.

ప్రదేశం : విజయవాడ
తేది : 24-06-2025

సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఎలక్ట్రానిక ఇండియాకు రోహిత్ శర్మ ప్రచారం

హైదరాబాద్: తమ ప్రముఖ వాణిజ్య ప్రదర్శన ఎలక్ట్రానిక ఇండియా 2025కు ప్రముఖ క్రికెటర్ రోహిత్ శర్మ ప్రచారం కల్పించనున్నారనిమెస్సే ముయెన్చెన్ ఇండియా తెలిపింది. ఈ ప్రదర్శన బెంగళూరులో సెప్టెంబర్ 17-19వరకు, ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో 2026 ఏప్రిల్‌లో 8-10 వరకు జరగనుందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బెంగళూరు ఎడిషన్‌లో 800 పైగా ఎగ్జిబిటర్లతో అతిపెద్ద ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నామని మస్సె ముయెన్సెస్ సిఇఒ భూపిందర్ సింగ్ తెలిపారు.

క్రోమా స్టోర్స్‌తో డ్రీమ్ టెక్నాలజీ భాగస్వామ్యం

న్యూఢిల్లీ : తమ ఆఫ్‌లైన్ వ్యాపార కార్యకలాపాలను విస్తరిస్తున్నట్లు డ్రీమ్ టెక్నాలజీ తెలిపింది. తాజాగా ఇందుకోసం క్రోమా స్టోర్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు పేర్కొంది. ఇది తమ స్మార్ట్ హోమ్ అప్లయెన్స్ మార్కెట్‌లో ముఖ్యమైన మైలురాయి అని తెలిపింది. ఈ భాగస్వామ్యం ద్వారా డ్రీమ్ టెక్నాలజీ తన స్మార్ట్ క్లీనింగ్, గ్రూమింగ్ ఉత్పత్తులను 20 పైగా నగరాల్లోని క్రోమా స్టోర్స్‌లో అందుబాటులోకి వస్తాయని డ్రీమ్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మను శర్మ తెలిపారు.

మేడిగడ్డపై బ్యారేజ్ పైనే చర్చిద్దాం

- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ సవాల్
- దళిత బంధు నిలిపివేతపై ఆగ్రహం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

సీఎం రేవంత్ రెడ్డి కూలిందని ఆరోపిస్తున్న మేడిగడ్డ బ్యారేజ్ పైనే చర్చిందుకు సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. దమ్ముంటే ముఖ్యమంత్రి తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో జరిగిన దళితబంధు సాధన సమితి సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చర్చకు రా అని సవాల్ విసిరి పారిపోయిన సీఎం మరోసారి నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా? అని తనకు సవాల్ విసిరారని ఎద్దేవా చేశారు. తుంగతుర్తి, సూర్యాపేట నియోజకవర్గాల చివరి మడి వరకు నీళ్లిచ్చిన నాయకులు కేసీఆర్ అని తెలిసి కూడా సీఎం అబద్ధాలాడుతున్నారని విమర్శించారు. హామీలు అమలు చేయమంటే ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని తప్పుపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాజకీయాల్లో బూతులు మాట్లాడటం తమకు ఇష్టం లేదనీ, కానీ సీఎం మాట్లాడిన భాషలో తిరిగి చెబితేనే ఆయనకు అర్థమవుతుందని వాడక తప్పడం లేదని కేటీఆర్ తెలిపారు.

దళిత బంధు నిలిపివేతపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన హామీ ఇచ్చారు. దళితబంధుపై పెట్టిన ఫ్రీజింగ్‌ను తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హామీ ఇచ్చినట్టుగా రూ.12 లక్షలతో దళిత బంధును ప్రారంభించాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనున్నట్టు తెలిపారు. దళితుల జీవితాల్లో సమగ్ర మార్పు తీసుకురావడానికి కేసీఆర్ రూ.10 లక్షలతో దళిత బంధును ప్రారంభించారని గుర్తుచేశారు. దానికి మరో రూ.2 లక్షలు కలిపి రూ.12 లక్షలు ఇస్తామని కాంగ్రెస్ ఓట్లు వేయించుకుని మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. దేశంలో దళితబంధు, రైతుబంధు వంటి కార్యక్రమాలు చేపట్టిన దమ్మున్న నాయకులు కేసీఆర్ అని కొనియాడారు. దళితుల అభివృద్ధి కోసం కళ్యాణలక్ష్మి, గురుకులాలు, దళిత బంధు అమలు చేశారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ప్రతి హామీని తుంగలో తొక్కి వారిని నిలువున మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 420 హామీలు ఇచ్చి కాంగ్రెస్ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను నిట్టనిలువునా మోసం చేసిందని దుయ్యబట్టారు. 100 రోజుల్లో హామీల అమలుపై నిలదీస్తే కేసులు బనాయించి బెదిరించారనీ, అయినా కాంగ్రెస్ మోసాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతూనే ఉంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత బంధు సాధన సమితి నేతలు, దళిత బంధు రాక ఇబ్బందులు పడుతున్న పలువురు దళితులు పాల్గొన్నారు.

ప్రభంజన్ యాదవ్ మృతి పట్ల కెసిఆర్ సంతాపం

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

తెలంగాణ ఉద్యమకారుడు, బహుజన మేధావి, ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టు మేధావిగా, యాక్టివిస్ట్ గా ప్రభంజన్ యాదవ్ చేసిన కృషిని కేసీఆర్ స్మరించుకున్నారు. ఢిల్లీలో తాను చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రభంజన్ యాదవ్ ఉద్యమ నిబద్ధత గొప్పదని కేసీఆర్ కొనియాడారు. మహాత్మా ఫూలే, అంబేద్కర్ సామాజిక తాత్విక ఆలోచనా దృక్పథంతో, బీసీ కులాల హక్కులు, పురోగతి కోసం నిత్యం తపించే ప్రభంజన్ యాదవ్ మరణంతో తెలంగాణ ఒక గొప్ప తాత్వికున్ని, సామాజిక ఉద్యమకారున్ని కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. శోక తప్తులైన ఆయన కుటుంబ సభ్యులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పెండింగ్ ఉపకార వేతనాలు చెల్లించాలి

- ఆరేళ్లుగా విద్యార్థుల బకాయిలు చెల్లించని ప్రభుత్వం
- మంత్రులు, ఎమ్మెల్యేల బకాయిలు ఒక్కరోజైనా ఆపారా ?
- గత ప్రభుత్వం మాదిరే కాంగ్రెస్ వైఖరి
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి నాగరాజు
- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో భారీ ర్యాలీ

ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు ఉధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆరేండ్ల నుంచి ఎస్సి, ఎస్టి, బిసి విద్యార్థులకు రావాల్సిన రూ.8,158 కోట్లు పేరుకుపోయాయని తెలిపారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కెవై ప్రణయ్ ఆధ్వర్యంలో శంషాబాద్‌లో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. శంషాబాద్ జాతీయ రహదారి-44 బస్‌స్టేషన్ నుంచి అంబేద్కర్ చౌరస్తా చేరుకుని అక్కడ రోడ్డుపై బైటాయించారు.

ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. విద్యార్థుల ఆగ్రహానికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిందన్నారు. ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి విద్యాశాఖ మంత్రిగా ఉంటూ విద్యార్థుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా బకాయిలు చెల్లించలేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తామని, బకాయిలు విడుదల చేస్తామని అనేక వేదికల్లో మాట్లాడిన ప్రస్తుత సిఎం.. ఎందుకు బకాయిలు విడుదల చేయడం లేదో చెప్పాలన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు, సిఎంకు ఒక్క నెల వేతనం అయినా ఆపుతున్నారా అంటూ ప్రశ్నించారు. ఉపకార వేతనాలు అందక ప్రయివేటు విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫీజులు చెల్లించలేని విద్యార్థులు చదువు మధ్యలో ఆపి, పనులకు వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనేకమంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని తెలిపారు. విద్యారంగ సమస్యలు చెప్పుకోవడానికి సిఎం అపాయింట్మెంట్ కూడా దొరకడం లేదన్నారు. విద్యార్థులపై నిర్బంధాలు కొనసాగిస్తే సహించేది లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపకార వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సెక్రటేరియట్, సిఎం క్యాంప్ ఆఫీసు, చలో హైదరాబాద్ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కెవై.ప్రణయ్, శంకర్ మాట్లాడుతూ.. ఈ ఆందోళన ఆరంభం మాత్రమేనని అన్నారు. జిల్లాలో సుమారు రూ.750 కోట్లు స్కాలర్‌షిప్ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రభుత్వం స్పందించి బకాయిలు విడుదల చేయకుంటే.. పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్, చరణ్, అరుణ్, వంశీ, తరంగ్, విప్లవ్, చరణ్, ప్రసాద్, కౌశిక్, తనిష్క, తరుణ్, ఉదయ్, శ్రీను, సాయి, హర్ష, సతీష్, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరిట మోసం

- బోర్డు తిప్పేసిన డిజిటల్ మైక్రో ఫైనాన్స్
- ఆదిలాబాద్‌లో కార్యాలయానికి తాళం

ప్రజాశక్తి -హైదరాబాద బ్యూరో

ఉద్యోగాల పేరిట నిరుద్యోగుల నుంచి డబ్బులు తీసుకొని డిజిటల్ మైక్రో ఫైనాన్స్ కంపెనీ బోర్డు తిప్పేసింది. ఈ ఘటన ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వెలుగు చూసింది. మోసపోయామని గ్రహించిన బాధితులు బుధవారం కార్యాలయం వద్దకు వచ్చి ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులుగా కార్యాలయం మూసేసి ఉంది. ఇంద్రవెల్లి మండలం శంకర్‌గూడకు చెందిన కృష్ణ పట్టణంలోని రాంనగర్ కాలనీలో ఇటీవల డిజిటల్ మైక్రో ఫైనాన్స్ పేరిట సంస్థను ఏర్పాటు చేశారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు ఆశ చూపాడు. అయితే డ్రెస్ కోడ్ కోసం రూ.20వేలు ఇవ్వాల్సి ఉంటుందని, అది వేతనంలో జమ చేస్తామని నమ్మించారు. ఇది నమ్మిన దాదాపు 300మందికిపైగా రూ.20వేల చొప్పున కట్టారు. అయితే, మొదటి నెల వేతనం రాకపోయే సరికి నిర్వాహకులను నిలదీశారు. మంగళవారం సాయంత్రం డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. తీరా బుధవారం వచ్చి చూస్తే కార్యాలయానికి తాళం వేసి ఉంది. సంబంధిత వ్యక్తుల ఫోన్లు స్విచ్ ఆఫ్ వస్తున్నాయి. దీంతో మోసపోయామని గమనించి బాధితులు తమకు న్యాయం చేయాలని కార్యాలయం ఎదుట బుధవారం బైటాయించారు. రెండు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా స్పందించడం లేదని వాపోయారు. ఆదిలాబాద్‌తో పాటు ఉట్నూర్, జైనూర్‌లో మొత్తం మూడు బ్రాంచ్‌లను ఏర్పాటు చేశారు. కృష్ణ ఇటీవల రిమ్స్‌కు కోటి రూపాయలతో పరికరాలు పంపిణీ చేస్తామని ప్రకటన కూడా చేశాడు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ.. మైక్రో ఫైనాన్స్ కంపెనీ ప్రారంభోత్సవానికి ఎంపీ, ఎమ్మెల్యేలు, ప్రముఖులు వచ్చారన్నారు. అది నమ్మి మోసం జరగదనే ధీమాతో ఉద్యోగం కోసం డబ్బులు కట్టామన్నారు. కృష్ణ అనే వ్యక్తి వెద్మ ఫౌండేషన్ పేరిట సామాజిక సేవ కొనసాగిస్తున్నారని తెలిసిందన్నారు. అదే నమ్మకంతో తాము డ్రెస్ కోడ్ కోసం రూ.20వేలు చెల్లించామని తెలిపారు. తమ డబ్బులు తమకు ఇప్పించాలని కోరారు. రూ.20వేల కంటే ఎక్కువ ఇస్తే మంచి పొజిషన్ ఉన్న జాబ్ ఇస్తామని చెప్పినట్టు చెప్పారు. అలా కొందరు రూ.20వేల నుంచి రూ.30వేల, మరికొందరు రూ.40వేలు కూడా చెల్లించామని వాపోయారు.

అధికారులందరిపై విచారణ జరపాలి

- ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములైన ప్రతీ ఒక్కరిపై సమగ్ర విచారణ జరపాలని కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ ప్రాజెక్టు నిర్మాణంలో పాలుపంచుకున్న అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు చేస్తే లెక్కకు మించిన ఆస్తులు బయటపడుతున్నాయని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో గ్రంథాలయ సంస్థ చైర్మెన్ రియాజ్‌తో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఈఎన్సీ మురళీధర్‌రావు దగ్గర ఐదు వందల కోట్లు బయటపడ్డాయంటే, మరి మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు దగ్గర ఎన్ని వేల కోట్లు బయటపడతాయో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు శ్రీధర్, హరిరామ్ నాయక్ దగ్గర కూడా ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నాయనే ఆరోపణలు వచ్చాయని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో భారీ నీటిపారుదల శాఖ బాధ్యతను కెసిఆర్, హరీశ్‌రావు నిర్వర్తించారని గుర్తు చేశారు.

విత్తన పత్తి రైతుల ధర్నా

- గద్వాల- ఐజ ప్రధాన రహదారిపై పెద్దఎత్తున బైఠాయింపు
- మొత్తం పంట తీసుకోవాలని డిమాండ్
- కంపెనీలు, ఆర్గనైజర్లతో మాట్లాడి పరిష్కరిస్తామన్న అధికారులు

ధర్నా చేస్తున్న రైతులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కంపెనీలు, ఆర్గనైజర్లు ఎకరాకి రెండు క్వింటాళ్ల పత్తి గింజలు మాత్రమే తీసుకుంటామన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ విత్తన పత్తి రైతులు పెద్దఎత్తున ధర్నాకు దిగారు. జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలం బింగిదొడ్డి స్టేజి వద్ద (గద్వాల- ఐజ ప్రధాన రహదారి) బుధవారం పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వీరికి పలు రాజకీయ పార్టీల నాయకులు మద్దతు తెలిపారు. విషయం తెలిసిన వెంటనే డిఎస్‌పి మొగిలయ్య, ఐజ తహసీల్దార్ జ్యోతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు రైతుల వద్దకొచ్చారు. ధర్నా విరమింపజేసేందుకు ప్రయత్నించారు. అడిషనల్ కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి గురువారం కలెక్టర్ కార్యాలయంలో కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్‌లను చర్చలకు పిలుస్తామని చెప్పారు. రైతులు పండించిన పంట మొత్తాన్ని కొనుగోలు చేసేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కలెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీల ప్రతినిధులు, ఆర్గనైజర్లు హాజరవుతున్న సందర్భంగా బాధిత రైతులందరూ కలెక్టర్ కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరు కావాలని కోరారు. ఇప్పటికే రైతులను అనేక రకాలుగా మోసం, దోపిడీ చేస్తున్నారని, కొన్ని సంవత్సరాలు నుంచి అనేక పోరాటాలు చేస్తున్నా కంపెనీలు, ఆర్గనైజర్ల ఆగడాలు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు, వ్యవసాయ శాఖ మంత్రి ఈ సమస్యపై దృష్టి సారించి విత్తన పత్తి రైతులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలో సుమారు 40 వేల మందికిపైగా విత్తనపత్తి సాగు చేస్తున్న రైతులున్నారని తెలిపారు. రైతు ప్రభుత్వంగా చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటిదాకా ఈ సమస్యపై దృష్టి సారించకపోవడం శోచనీయమన్నారు. ఇటీవల జిల్లాకు వచ్చిన రాష్ట్ర వ్యవసాయ రైతు కమిషన్‌కు విత్తన పత్తి రైతుల సమస్యలపై వివరించినా ఇప్పటికీ సమస్యను పరిష్కరించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీలు, ఆర్గనైజర్లు ఎకరాకు రెండు క్వింటాళ్ల పంటనే తీసుకుంటామని మెలిక పెట్టడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు.

ఫౌండేషన్ సీడ్ ఇచ్చి.. విత్తన పత్తిని నాటి క్రాసింగ్‌కు సిద్ధమవుతున్న సమయంలో ఎకరాకు రెండు క్వింటాళ్లే తీసుకుంటామనడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఇప్పటికే ఎకరాకు రూ.లక్షకు పైగా పెట్టుబడి పెట్టారన్నారు. ఈ ధర్నాలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వివి నర్సింహ్మ, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్‌దొడ్డి వెంకట్‌రాములు, నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ రంజిత్ కుమార్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య పాల్గొన్నారు.

సాగర్ ఎడమ కాలువకు సాగునీరు విడుదల చేయాలి



ధర్నా చేస్తున్న రైతులు

- ఎన్ఎస్‌పి ఇఇ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణ కేంద్రంలోని ఎన్ఎస్‌పి ఈఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. అనంతరం కార్యాలయంలో సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు సాగునీటి కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 560 అడుగుల నీరు చేరిందన్నారు. శ్రీశైలం నుంచి సాగర్ ప్రాజెక్టుకు రోజూ 50 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తోందని, ప్రాజెక్టు పూర్తిగా నిండే అవకాశమున్నందున ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి వానాకాలం సాగు పనుల్లో ఉన్న రైతులందరినీ ఆదుకోవాలని కోరారు.

నీటి విడుదల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాల్వాయి రామ్ రెడ్డి, మండల కార్యదర్శి కోట్ల శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు పోలేపల్లి గోవింద్ రెడ్డి, గాయం వీరారెడ్డి, లిఫ్టు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పాదూరి శశిధర్ రెడ్డి, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, నాయకులు రవి నాయక్, కోటిరెడ్డి, చౌగాని వెంకన్న, పిఎసిఎస్ డైరెక్టర్ వస్కుల సూర్యం, ఉన్నాం వెంకటేశ్వర్లు, వాడపల్లి రమేష్, సలీం పాషా పాల్గొన్నారు.

ఆర్‌టిఎ చెక్‌పోస్టుపై ఎసిబి రైడ్

- ఉదయం నుంచి సాయంత్రం వరకు సోదాలు
- ఒకవైపు సోదాలు.. మరోవైపు కొనసాగిన వసూళ్లు
- ఎఎమ్‌విఐ, ఐదుగురు ఏజెంట్లపై కేసు నమోదు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో: కామారెడ్డి జిల్లా భిక్కనూర్ మండలంలోని జంగంపల్లి శివారులో 44వ జాతీయ రహదారి పక్కన గల ఆర్టీఏ చెక్‌పోస్టుపై బుధవారం ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తనిఖీలు చేపట్టారు. లారీల డ్రైవర్‌ల నుంచి ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేస్తున్నట్టు కొద్ది రోజులుగా అనేక ఆరోపణలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏసీబీ సోదాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఒకవైపు సోదాలు జరుగుతుండగా.. మరో వైపు డబ్బుల వసూళ్లలో భాగంగా చెక్‌పోస్టు వద్ద ఏర్పాటు చేసిన డబ్బాలో డ్రైవర్‌లు డబ్బులు వేసుకుంటూ వెళ్లడం గమనార్హం. ఈ దాడుల్లో ఏఎంవీఐ సామ్ రీచర్డ్ సన్ వద్ద లెక్కల్లో చూపని రూ.16వేలు, ప్రయివేట్ ఏజెంట్ శివకుమార్ వద్ద రూ.29వేలు స్వాధీనం చేసుకున్నారు. మరో రూ.24వేలను కార్యాలయ ఫైల్ ఫోల్డర్‌లో దాచిపెట్టినట్టు గుర్తించారు. ఆర్టీఏ చెక్‌పాయింట్ వద్ద డ్రైవర్లు నిత్యం నగదు చెల్లించడం.. కొంతకాలంగా సాగుతున్న దోపిడీపై అందిన సమాచారంతో మేరకు ఆకస్మిక దాడులు చేసినట్టు ఏసీబీ అధికారులు తెలిపారు. తనిఖీల సమయంలో లారీ డ్రైవర్లు చెక్‌పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన డబ్బాలో వేసిన నగదు రూ.23వేలుగా గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. లెక్కలో చూపని రూ.52వేలు మొత్తాన్ని స్వాధీనం చేసుకుని ఏఎంవీఐ, ఐదుగురు ప్రయివేట్ ఏజెంట్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్టు అధికారులు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగులు లంచం అడిగితే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064కి ఫిర్యాదు చేయాలని, తెలంగాణ సోషల్ మీడియా.. వాట్సాప్ నెంబర్ 9440446106కి ఫిర్యాదు చేయాలని ఏసీబీ అధికారులు సూచించారు.

మలక్‌పేట హత్య కేసులో విచారణ వేగవంతం

- పథకం ప్రకారమే కాల్పులు
- 9 మంది పాల్గొన్నట్టు పోలీసుల అనుమానం
- నిందితుల కోసం పది బృందాల జల్లెడ

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైదరాబాద్ నగరంలోని మలక్‌పేటలో సిపిఐ నేత హత్య ఘటనపై పోలీసులు విచారణను వేగవంతం చేశారు. నలుగురు ప్రత్యక్షంగా, ఐదుగురు పరోక్షంగా పాల్గొన్నట్టు గుర్తించారు. మంగళవారం ఉదయం వాకింగ్ చేస్తున్న సిపిఐ రాష్ట్ర నాయకులు చందు నాయక్‌పై కాల్పులు జరిపింది రాజేష్, ప్రశాంత్, ఏడుకొండలు, సుధాకర్‌గా గుర్తించారు. వారికి సహాయ సహకారాలు అందించింది రాజేష్‌తోపాటు రవీంద్రాచారి, రాయుడు, యాదిరెడ్డి, మున్నా, శివల పేర్లను ఎఫ్‌ఐఆర్‌లో నమోదు చేశారు.

చందు నాయక్‌ను హతమార్చేందుకు రెండ్రోజుల నుంచి రెక్కీ నిర్వహించిన నిందితులు పథకం ప్రకారమే స్విఫ్ట్ కారులో ఆయనను అనుసరించారు. అదును చూసుకుని క్షణాల్లో చందునాయక్ ముందుకొచ్చి కండ్లల్లో కారం కొట్టారు. ప్రాణభయంతో పారిపోతున్న అతన్ని వెంటాడి తుపాకీతో కాల్పులు జరిపారు. దాంతో అతను అక్కడికక్కడే మృతిచెందారు. పరారీలోవున్న నిందితుల కోసం 10 ప్రత్యేక పోలీసు బృందాలు జల్లెపడుతున్నాయి.

భూతగాదాలే కారణం..

ముఖ్యంగా కాల్పులకు కుంట్లూర్‌లోని భూతగాదాలే కారణమని పోలీసులు ప్రాథమిక నిర్ధారణకు వచ్చారు. భూమి విషయమై కొద్ది రోజుల నుంచి రాజేష్‌కు, చందు నాయక్‌కు మధ్య విభేదాలు నడుస్తున్నాయి. కుంట్లూరులోని రావి నారాయణరెడ్డి నగర్‌లో చందునాయక్ అనుచరులు గుడిసెలు వేయడంతో రాజేష్ కక్ష పెంచుకున్నాడని పోలీసుల విచారణలో తేలింది. సీపీఐలో చందునాయక్ ప్రస్తుతం కౌన్సిల్ మెంబర్‌గా ఉన్నారు. అయితే, నిందితులు చౌటుప్పల్ వైపు పారిపోయినట్టు సీసీ కెమెరాల్లో గుర్తించిన పోలీసులు ఆ మేరకు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. చందు నాయక్‌కు ప్రాణహాని ఉన్నా ఎందుకు ఫిర్యాదు చేయలేదనే కోణంలోనూ పోలీసులు ఆరా తీస్తున్నారు.

అన్నంను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండ (కమలాపూర్) ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను బుధవారం ఆర్డీఓ రమణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే తనిఖీ చేశారు. హాస్టల్, పాఠశాల పరిసరాలు, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. పిచ్చి మొక్కలు తొలగించాలన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే, ఆర్డీఓ విద్యార్థినులతో కలిసి ఉదయం అల్పాహారం చేశారు. వారి వెంట ఎంపీడీఓ డానియల్, సీఐ నరసింహులు, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ తదితరులు ఉన్నారు.

ఎసిబి సోదాలతో ఇంజనీరింగ్ శాఖల్లో గుబులు

- బయటపడుతున్న అవినీతి,అక్రమాలు
- నీటిపారుదల, పిఆర్ శాఖల్లో గుబులు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) దాడులతో ఇంజినీరింగ్ శాఖల్లో గుబులు కనిపిస్తున్నది. కీలకమైన అధికారులే ఏసీబీ వలలో పడటంతో సాధారణ ఇంజినీర్లల్లో ఆందోళన కనిపిస్తున్నది. కాళేశ్వరం లోపాలు బయటపడి ఒక్కొక్కరుగా సీనియర్ ఇంజినీర్లు, అధికారులు అవినీతి నిరోధక శాఖకు చిక్కుతుండటంతో నీటిపారుదల, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖలో కదలిక కనిపిస్తున్నది. ఉద్యోగులు, ఇంజినీర్లు, సిబ్బందిలో ఒకింత గగుర్పాటు కనిపిస్తున్నది. ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వర్తిస్తూ కోట్ల రూపాయల పోగేసుకుంటూ ఆదాయానికి మించి సంపాదిస్తుండటంతో ఏసీబీ కన్నేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇప్పటికే రూ. 82 వేల కోట్లు ఖర్చుపెట్టారు. ఇందులో సుమారు 30 శాతానికిపైగా కమీషన్లు మింగారనే ఆరోపణలు, విమర్శలు గతంలోనే వెల్లువెత్తాయి. ఆనేపథ్యంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ చేస్తున్న సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో కీలకంగా వ్యవహరించిన నల్లా వెంకటేశ్వర్లు, హరిరాం, ఇతరులపై చర్యలు తీసుకున్నారు. ఒకరు చనిపోయారు. మాజీ ఈఎన్సీ సి మురళీధర్‌ను సైతం మంగళవారం ఏసీబీ పట్టుకుంది. వందలకోట్ల ఆస్తులు సంపాదించినట్టు దాదాపు 11 ప్రాంతాల్లో చేసిన దాడుల్లో బట్టబయలైంది. ఆయన్ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అలాగే పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కనకరత్నం సైతం బుధవారం ఏసీబీకి చిక్కారు. బదిలీ విషయంలో అధికారి నుంచి లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు. పీఆర్ ఇంజినీరింగ్ కార్యాలయంతోపాటు నగర శివార్లల్లోని కేపీహెచ్‌బీలో ఉన్న ఆయన నివాసంలోనూ ఎసిబి సోదాలు నిర్వహించింది. అటు నీటిపారుదల శాఖ మాజీ ఈఎన్సీతోపాటు ఇటు పీఆర్ శాఖ ఈఎన్సీ ఇండ్లల్లో ఆస్తులు, ఆదాయానికి సంబంధించి కీలకపత్రాలు ఏసీబీ స్వాధీనం చేసుకుంది.



మాట్లాడుతున్న బండారు రవికుమార్

జిఓ 49ను రద్దు చేయాలి

- ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లాలో టైగర్ కన్జర్వేషన్ రిజర్వ్ ఫారెస్ట్ ఏర్పాటును విరమించుకొని, జీఓ 49ను రద్దు చేయాలని ప్రజా సంఘాల వేదిక రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని హెచ్‌కేజీఎన్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామసభలు నిర్వహించకుండా.. ప్రజాభిప్రాయ సేకరణ తీసుకోకుండా, పీసా చట్టం అమలు చేయకుండా జీఓ తీసుకురావడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆదివాసీ గ్రామాలకు ఐటీడీఏ ద్వారా మంజూరైన బోర్లు, త్రీఫేజ్ కరెంట్, రహదారులు వేయకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను కూడా కట్టనీయడం లేదన్నారు. ఇప్పటికే కవ్వాల్ టైగర్ జోన్ పేరుతో ఆదివాసుల అభివృద్ధికి ఎన్నో ఆంక్షలు పెట్టి అడ్డుపడుతున్నారని, మళ్లీ జీఓ 49 టైగర్ కన్జర్వేషన్ పేరుతో వారి మనుగడను ప్రశ్నార్థకం చేసే ప్రయత్నాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు భూపాల్, ఉడత రవీందర్, పైళ్ల ఆశయ్య, దర్శనాల మల్లేష్, కూశన రాజన్న, పూసం సచిన్, ఎర్మ పున్నం, తొడసం శంభు, అన్నమొల్ల కిరణ్, బొజ్జ ఆశన్న, కోట శ్రీనివాస్, అశోక్, ఆత్రం తనుష్ పాల్గొన్నారు.